## క్లుప్తంగా

### నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**చింతపల్లి :** మండలంలో బుధవారం ఉదయం 8 గంటల నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ ఏఈ మురళీమోహన్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. చింతపల్లి సబ్‌స్టేషన్‌లో విద్యుత్ మరమ్మతులు ఉన్నందున విద్యుత్ నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

### అరకిలో వెండి విరాళం

**మిర్యాలగూడ :** రామచంద్రగూడెం బైపాస్ వద్ద నిర్మిస్తున్న అభయాంజనేయస్వామి విగ్రహం, దేవాలయానికి పట్టణానికి చెందిన పడగంటి అశ్వన్‌కుమార్ అర కేజీ వెండిని మంగళవారం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా అశ్వన్‌కుమార్ మాట్లాడుతూ స్వామివారికి తనవంతుగా వెండిని అందించడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, శాస్త్రి, సైదిరెడ్డి, కోల నాగరాజు, బంటు వంశీ, పోగుల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

### బిచ్యానాయక్ మృతి బాధాకరం



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బాలునాయక్

**పెద్దఅడిశర్లపల్లి :** గుడిపల్లి మండలంలోని మాధాపురం గ్రామానికి చెందిన రమావత్ బిచ్యానాయక్ మృతి బాధాకరమని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. మంగళవారం గుడిపల్లి మండలంలోని మాధాపురంలో బిచ్యానాయక్ మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సిరాజ్‌ఖాన్, గోవర్ధన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనునాయక్ పాల్గొన్నారు.

### కాంగ్రెస్ సీనియర్ నేత రంగశాయి రెడ్డి మృతి



**త్రిపురారం :** నిడమనూరు మండలంలోని తుమ్మడం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నేత రంగశాయి రెడ్డి కొన్ని రోజులలుగా అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. దీంతో తుమ్మడం గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి. నేడు ముకుందాపురం నుంచి తుమ్మడం వరకు రంగాశాయి రెడ్డి మృతదేహాన్ని ర్యాలీ నిర్వహించి తుమ్మడంలో అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ కార్యకర్తల పేర్కొన్నారు.

### దరఖాస్తు చేసుకోవాలి

**మిర్యాలగూడ :** డిసెంబర్ 31, 2024 వరకు కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకం వచ్చిన రైతులు ఈనెల 26తేదీ లోపు రైతు భరోసా కింద దరఖాస్తు చేసుకోవాలని ఏడీఏ దేవ్‌సింగ్ అన్నారు. మంగళవారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ రైతు భరోసాకు దరఖాస్తు పెట్టుకోని రైతులు పట్టాదారు పాస్‌పుస్తకం, ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్, ఈకేవైసీ జీరాక్స్‌లతోపాటు దరఖాస్తు ఫారాలను స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయాల్లో లేదా ఏఈఓ లకు ఈనెల 26లోపు అందజేయాలన్నారు. రైతు భరోసా పథకం కింద అకౌంట్ నెంబర్ మార్పులు లేదా ఇతర సవరణలు ఉన్న రైతులు ఈనెల 24 వరకు వ్యవసాయ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

### అర్హులకు పథకాలు వర్తింపజేయాలి

**వేములపల్లి :** ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను నిజమైన లబ్ధిదారులకు కాకుండా అనర్హులకు అందిస్తుందని సీపీఎం జిల్లా నాయకుడు రొండి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండలంలోని బుగ్గబావిగూడెంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రెడ్డబోయిన యాదయ్య, జానయ్య, వెంకన్న, శైలజ, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

### ఆపార్ ఐడీ జనరేట్ చేసుకోవాలి



మాట్లాడుతున్న ఎంఈఓ నాగేశ్వర్‌రావు

**కొండమల్లేపల్లి :** మండల పరిధిలోని ప్రతి విద్యార్థి తప్పనిసరిగా అపార్ ఐడీని జనరేట్ చేసుకోవాలని ఎంఈఓ ఆర్.నాగేశ్వర్‌రావు సూచించారు. మంగళవారం మండల కేంద్రంలో హెచ్‌ఎంలకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో మారం శివశంకర్, జమీర్‌హుస్సేన్, దారం శ్రీనివాస్, స్వాతి పాల్గొన్నారు.

### పోస్టర్ ఆవిష్కరణ

**పెద్దవూర :** ఈ నెల 25న సంగారెడ్డిలో నిర్వహించనున్న సీపీఎం రాష్ట్ర మహాసభల పోస్టర్‌ను మంగళవారం మండల కేంద్రంలో ఆ పార్టీ మండల కార్యదర్శి దుబ్బ రామచంద్రయ్య ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఎస్‌కే బషీర్, రామకృష్ణ, సైదులు, సత్యనారాయణ, మైనుద్దీన్ ఉన్నారు.

# లబ్ధిదారుల ఎంపికకు గ్రామసభలు

**మిర్యాలగూడ టౌన్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా లబ్ధిదారుల ఎంపికకు నిర్వహిస్తున్న గ్రామ సభలు మంగళవారం నుంచి ప్రారంభమయ్యాయి. మిర్యాలగూడ పట్టణంలో ఒకటి నుంచి 12 వార్డుల్లో సభలు నిర్వహించారు. ఎలాంటి ఘటనలో చోటుచేసుకోకుండా ముందస్తుగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. అర్హుల జాబితాలో పేర్లు లేకపోవడంతో రేషన్ కార్డులకు 800 దరఖాస్తులు రాగా, ఇందిరమ్మ ఇండ్లకు 400 వరకు దరఖాస్తులు వచ్చాయని అధికారులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మహ్మద్ యూసుఫ్, మున్సిపల్ డీఈ వెంకన్నలు మాట్లాడుతూ దరఖాస్తులు స్వీకరణ నిరంతరం ప్రక్రియ అని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు శాగం జయలక్ష్మి, బంటు రమేష్, నర్సిరెడ్డి, నాగలక్ష్మి, అధికారులు బక్కయ్య, శంకర్, జ్ఞానేశ్వరీ, శ్వేతారెడ్డి, సోమయ్య, జాఫర్, అంజయ్య, వెంకటరమణ, వినోద్‌కుమార్, కల్పన, ధరణి తదితరులున్నారు.

**ఒక వైపు క్లాసులు.. మరో వైపు వార్డు సభ**

**మిర్యాలగూడ టౌన్ :** పట్టణంలోని తాళ్లగడ్డ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం వార్డు సభను నిర్వహించారు. అయితే వార్డు సభకు పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చారు. దీంతో అదే సమయంలో విద్యార్థులు భోజనానికి వదిలి పెట్టడంతో కొంత ఇబ్బంది పడ్డారు. ఎప్పుడు మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులు వరండాలో కూర్చునేవారు కానీ దరఖాస్తులు నింపేందుకు వరండలో కూర్చొవడంతో విద్యార్థులకు ఇబ్బందులు తప్పలేదు. ఒక వైపు పాఠశాల నడుస్తుండగా మరో వైపు వార్డు సభ నిర్వహించడం పై విద్యార్థుల తల్లిదండ్రులు అసంతృప్తిని వ్యక్తం చేశారు.

**అర్హులందరికీ సంక్షేమ పథకాలు**

**మిర్యాలగూడ :** అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథాకలను అందిస్తామని తహసీల్దార్ హరిబాబు అన్నారు. మంగళవారం మండలంలోని 12 గ్రామ పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా తడకమళ్లలో నిర్వహించిన గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఐలు రామకృష్ణ, సత్యనారాయణ ఉన్నారు.

**వేములపల్లి :** మండలంలో అర్హత కలిగిన ప్రతి ఒక్క లబ్ధిదారుడికి సంక్షేమ పథకాలు వర్తింపజేస్తామని మండల ప్రత్యేకాధికారి శ్రీనివాస్‌రావు అన్నారు. మంగళవారం మండలంలోని బుగ్గబావిగూడెం, ఆమనగల్లు, రావులపెంట గ్రామాల్లో నిర్వహించిన గ్రామసభల్లో ఆయన పాల్గొన్నారు. గ్రామసభలో ప్రదర్శించిన అర్హుల జాబితాలో తమ పేర్లు లేకపోవడంతో పలువురు గ్రామస్తులు అధికారులను నిలదీశారు. గ్రామ సభల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్‌ఐ వెంకటేశ్వర్లు బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పుష్పలత, ఎంపీడీఓ శారదాదేవి, ఎంపీఓ లలిత, ఎంపీఓ కిశోర్‌నాయక్, కార్యదర్శులు సబిత, రాంరెడ్డి, ఏఈవోలు నితిన్, మల్సూర్, నాయకులు కృష్ణమూర్తి, పిల్ల సందీప్, సతీష్‌రెడ్డి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

**అర్హులందరికీ అందిస్తాం**

**వేములపల్లి(మాడుగులపల్లి) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్‌కార్డుల పంపిణీ, రైతు భరోసా పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందిస్తామని ఎంపీడీవో తిరుమలస్వామి అన్నారు. మంగళవారం మాడ్గులపల్లి మండలంలోని గ్యారకుంటపాలెం, మాచినపల్లి, గోపాలపురం, కన్నెకల్, అభంగాపురం, దాచారం గ్రామాల్లో మంగళవారం గ్రామసభలు నిర్వహించగా ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ వెంకటమ్మ, ఏపీఎం చంద్రశేఖర్, తహసీల్దార్ సురేష్, ఎంపీఓ సంగీత, ఏపీఓ శ్రీనివాస్‌రెడ్డి, ఏఓ శివకుమార్ పాల్గొన్నారు.



మిర్యాలగూడ టౌన్ : తాళ్లగడ్డ జెడ్పీహెచ్‌ఎస్‌లో ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు



అడవిదేవులపల్లి : మొల్కచర్లలో అధికారులను నిలదీస్తున్న గ్రామస్తులు

**మొల్క చర్ల గ్రామ సభలో గందరగోళం**

**అడవిదేవులపల్లి :** మండలంలోని మొల్కచర్ల గ్రామ పంచాయితీలోని రైతు వేదికలో గ్రామ సభలో గందరగోళం పరిస్థితి నెలకొంది. మంగళవారం మండలంలో మొల్కచర్ల, జిలకరకుంటతండా, బంగారు కుంటతండా, నడిగడ్డ, నల్లమెట్ల తండాల్లో ప్రజాపాలన గ్రామ సభలను నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల పేర్లు ప్రకటించారు. మొల్కచర్ల గ్రామ సభలో అనార్హులకు పేర్లు ఉన్నాయంటూ గ్రామ సభ అధికారులతో గ్రామస్తులు వాగ్వాదానికి దిగారు. దీంతో గ్రామ సభలో జరిగిన గందరగోళంతో అధికారులను పోలీసులు మండల కేంద్రానికి తరలించారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్‌చార్జ్ తహసీల్దార్ శ్రీనివాస్, ఆర్‌ఐ శ్యాం, ఎస్‌ఐ శేఖర్, ఎంపీడీఓ ఎండీ మోసిన్‌బిన్ అహ్మద్, పంచాయతీ కార్యదర్శులు సురేష్, శ్రీనివాస్, కళ్యాణి, ఏఈఓ నరేష్ తదితరులున్నారు.

**అర్హులైనవారందరికీ రేషన్‌కార్డులు**

**గుర్రంపోడు :** రేషన్‌కార్డులు అర్హులైన ప్రతి కుటుంబానికి అందించడంతోపాటు రేషన్‌కార్డుల్లో కొత్త సభ్యుల చేర్పులకు అవకాశం ఉంటుందని జిల్లా పౌరసర ఫరాల అధికారి వి. వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం మండలంలోని ఆమలూరు, నడికూడ, కోయగూరొనిబావి గ్రామ సభలను ఆకస్మికంగా సందర్శించి మాట్లాడారు. ఎంపీడీఓ మంజుల, ఎంపీఓ పద్మ, వ్యవసాయాధికారి మాధవరెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ ఫరీదుద్దీన్ పాల్గొన్నారు.

**వార్డు సభలను సద్వినియోగం చేసుకోవాలి**

**హాలియా :** ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వార్డు సభలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని హాలియా మున్సిపల్ కమిషనర్ రామదుర్గారెడ్డి అన్నారు. మంగళవారం హాలియా మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డు, 5వ వార్డు, 9వ వార్డులో నిర్వహించిన వార్డు సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. అదే విధంగా అనుముల మండలంలోని అన్నారం, ముక్కామల, తిమ్మాపురం, కొత్తపల్లి, పంగవానికుంట, పంగవానికుంట తండా, వీర్లగడ్డతండా గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హాలియా మున్సిపల్ చైర్ పర్సన్ అనుపమా నరేందర్ రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, మాజీ వైస్ చైర్మన్ నల్లగొండ సుధాకర్, కౌన్సిలర్ వెంకటయ్య, మేనేజర్ అబ్దుల్ రఫీ, కోఆప్షన్ సభ్యుడు సైదులు ఉన్నారు.

**ఏడు గ్రామాల్లో గ్రామసభలు**

**పెద్దవూర :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన గ్రామసభలు మొదటి రోజు మండలంలోని బట్టుగూడెం, పర్వేదుల, జయరాం తండా, పాల్తీతండా, కొత్తలూరు, బసిరెడ్డిపల్లి, శిర్సనగండ్ల గ్రామాల్లో నిర్వహించారు. మండలంలోని పాల్తీతండాలో ఇందిరమ్మ ఇళ్ల జాబితా, రేషన్ కార్డులపై కొంతసేపు అధికారులతో వాగ్వాదం జరిగింది. ఈ జాబితాలో పేర్లు రాని అర్హులైన లబ్ధిదారులు నూతనంగా దరఖాస్తులు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సరోజ పావని, ఎంపీడీఓ సుధీర్‌కుమార్, ఏఓ సందీప్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ దీక్షిత్, సూపరింటెండెంట్ హఫీజ్, అధికారులు, పాల్గొన్నారు.



త్రిపురారం : మాట్లాడుతున్న ఎంపీడీఓ

**నాగార్జునసాగర్ :** నందికొండలో అర్హులైన వారందరికీ రేషన్‌కార్డులు ఇస్తామని నందికొండ మున్సిపాలిటీ కమీషనర్ శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం ప్రజాపాలనలో భాగంగా నందికొండలోని హిల్ కాలనీలో పైలాన్‌కాలనీలలో జరిగిన వార్డు సభలలో పాల్గొని మాట్లాడారు. ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల సభ తీర్మానం అనంతరం ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందన్నారు. అలాగే మున్సిపాలిటీలోని కాలనీలలో జరుగుతున్న వార్డు సభలు, ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులను అదనపు కలెక్టర్ శ్రీనివాస్ పరిశీలించారు. ప్రజలు ఇచ్చే దరకాస్తులన్నింటిని తీసుకోవాలని సూచనలు చేశారు.

**అధికారులను నిలదీసిన మహిళలు**

**త్రిపురారం :** నిడమనూరు, త్రిపురారం మండలాల్లోని గ్రామాల్లో అధికారులు మంగళవారం గ్రామసభను నిర్వహించారు. ఇప్పటికే పలు పథకాలు మంజూరైన వారి జాబితాను గ్రామ సభలో ప్రకటించారు. త్రిపురారం గ్రామ పంచాయతీ ముందు ఏర్పాటు చే సిన గ్రామసభలో అనర్హుల పేర్లు వచ్చాయని పలువురు మహిళలు అధికారులను నిలదీశారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో భాగంగా ఐదుగురు వ్యక్తులను అధికారులు ప్రకటించడం దారుణమని అధికారులు అసలైన అర్హులను గుర్తించి అమలు చేయాని త్రిపురారం మండల బీజేపీ ఆధ్వర్యంలో ఎంపీడీఓ విజయ కుమారికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

**కొండమల్లేపల్లి :** కొండమల్లేపల్లి మండల పరిధిలో పలు గ్రామపంచాయతీలలో సంక్షేమ పథకాల లబ్ధిదారుల గుర్తింపునకు గ్రామ సభలను నిర్వహించారు. గతంలో చేసిన సర్వే ప్రకారం లబ్ధిదారుల పేర్లను అధికారులు చదివి వినిపించారు. అనంతరం మంగళవారం ప్రజల నుంచి నూతన రేషన్ కార్డుల కోసం 206 దరఖాస్తులు, ఆత్మీయ భరోసా కింద 67 దరఖాస్తులు, ఇందిరమ్మ ఇళ్ల కోసం 61 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీఓ బాలరాజురెడ్డి తెలిపారు. అదేవిధంగా గుమ్మడవెల్లి గ్రామంలో గ్రామ సభలో కనీసం మాజీ సర్పంచ్‌కు సమాచారం ఇవ్వలేదని, కేవలం కాంగ్రెస్ పార్టీకి చెందిన లబ్ధిదారులను ఎంపిక చేశారని, న్యాయబద్ధంగా లబ్ధిదారుల ఎంపిక చేయలేదని గుమ్మడవెల్లి మాజీ సర్పంచ్ గుండెబోయిన లింగంయాదవ్ అన్నారు.



గుర్రంపోడు : నడికూడ గ్రామసభలో మాట్లాడుతున్న డీఎస్‌ఓ వెంకటేశ్వర్లు



పెద్దఅడిశర్లపల్లి : అక్కంపల్లిలో..



హాలియా : 1వ వార్డు సభలో మాట్లాడుతున్న కమిషనర్ రామదుర్గారెడ్డి

**ఉమ్మడి మండలంలో 742 దరఖాస్తులు..**

**పెద్దఅడిశర్లపల్లి :** పెద్దఅడిశర్లపల్లి ఉమ్మడి మండలంలో మంగళవారం నిర్వహించిన గ్రామసభల్లో 742 మంది ప్రభుత్వ పథకాలకు దరఖాస్తు చేసుకున్నారు. మండంలోని పోల్కంపల్లి, మాధాపురం, అంగడిపేట ఎక్స్‌రోడ్, అక్కంపల్లి, మేడారం, తిరుమలగిరి, రోళ్లకల్లు, కోదండాపురం గ్రామాల్లో జరిగిన గ్రామ సభల్లో ఇందిరమ్మ ఇళ్లకు 220, రేషన్ కార్డులకు 318,రైతు భరోసాకు 74,ఆత్మీయ భరోసాకు 130 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీఓ చంద్రమౌళి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ చంద్రమౌళి, తహసీల్దార్ శ్రీనివాస్‌రావు, మధుహాసిని, ఎంఈఓలు వెంకటయ్య, శ్రీనివాస్‌లు, ఏఓ పాండు, చంద్రశేఖర్, ఏపీఓ శ్రీనివాస్ ఉన్నారు.

**డిండి :** రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 26వ తేది నుంచి అందించే నాలుగు సంక్షేమ పథకాలకు సంబంధించి తయారు చేసిన లబ్ధిదారుల జాబితాను అధికారులు మండలంలోని 10 గ్రామపంచాయతీల్లో మంగళవారం నిర్వహించిన గ్రామ సభలో ప్రవేశ పెట్టారు. ఈ సందర్భంగా రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సంక్షేమ పథకం అర్హుల జాబితాలో దాదాపు 40 శాతం మంది అనర్హులున్నారని పలువురు గ్రామస్తులు సభా దృష్టికి తీసుకొచ్చారు. దీంతో ప్రజల నుంచి వచ్చిన అభ్యంతరాలను స్వీకరించి జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని అధికారులు చెప్పారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఆంజనేయులు, ఎంపీడీఓ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



వేములపల్లి : ఆమనగల్లులో..



పెద్దవూర : పాల్తీతండాలో..



నాగార్జున సాగర్ : దరఖాస్తులు స్వీకరిస్తున్న మున్సిపల్ అధికారులు



డిండి: ప్రతాప్‌నగర్‌లో..

## పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

**మిర్యాలగూడ టౌన్ :** సీపీఎస్ విధానాన్ని తక్షణమే రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని టీజేఏసీ టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి పొన్నాల గోపాల్‌రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం మిర్యాలగూడలోని పలు ఉపాధ్యాయ సంఘాలు, టీచర్ల వద్దకు వెళ్లి ఓటు అభ్యర్థించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో పాలక ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని ఆరోపించారు. వీరి సమస్యల పరిష్కారం కోసం మంత్రులతో కమిటీ వేసినప్పటికీ అది కాగితాలకే పరిమితమైందన్నారు. ఆయన వెంట టీజీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన నాగేశ్వర్‌రావు, జిల్లా ఉపాధ్యక్షులు లావూరి క్రాంతికుమార్, సత్యప్రకాశ్‌నాయుడు, పి. జానయ్య తదితరులున్నారు.

## ట్రైటా రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా యాదగిరి



**పెద్దవూర:** తెలంగాణ గిరిజన గురుకుల విద్యాలయాల ఉపాధ్యాయ సంఘం(ట్రైటా) రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా మండల కేంద్రంలోని తెలంగాణ గిరిజన గురుకుల విద్యాలయంలో రసాయన శాస్త్రం జూనియర్ లెక్చరర్‌గా విధులు నిర్వర్తిస్తున్న డాక్టర్ జి. యాదగిరి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం హైదరాబాద్‌లోని జగ్జీవన్‌రాం భవన్‌లో నిర్వహించిన సంఘం ఆరో విద్యా సదస్సులో యాదగిరిని నియమించారు. తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. గిరిజన గురుకుల విద్యాలయాల్లో పనిచేస్తున్న టీజీటీ, పీజీటీ, జూనియర్ లెక్చరర్‌ల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. యాదగిరి ఎన్నిక పట్ల రాష్ట్ర అధ్యక్షుడు రుషికేష్, ప్రిన్సిపాల్ భూక్యా మంగ్యా, పరశురాం, సహచర ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

## బడిబయటి పిల్లలను గుర్తింపునకు స్పెషల్ డ్రైవ్



వివరాలు సేకరిస్తున్న అధికారులు

**కొండమల్లేపల్లి :** బడిబయట ఉన్న పిల్లలను గుర్తించేందుకు మండల పరిధిలో ఈనెల 10వ తేదీ నుంచి 25వ తేదీ వరకు ప్రత్యేక డ్రైవ్ చేపడుతున్నట్లు ఆ డ్రైవ్ మెంబర్ హుస్సేన్ తెలిపారు. ఎంఈఓ ఆదేశాల మేరకు ఈ స్పెషల్ డ్రైవ్ చేపడుతున్నట్లు పేర్కొన్నారు. బడికి దూరంగా ఉన్న పిల్లలను బడిలో చేర్పించాలని ఆయన కోరారు. ఆయన వెంట శివ శంకర్ తదితరులున్నారు.

## బీసీ రిజర్వేషన్లపై స్పష్టమైన వైఖరి ప్రకటించాలి

**మిర్యాలగూడ టౌన్ :** బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వం స్పష్టమైన వైఖరిని ప్రకటించాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ అన్నారు. మంగళవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీ రిజర్వేషన్లు 42శాతానికి పెంచిన తరువాతనే స్థానిక సంస్థల ఎన్నికల్లోకి వెళ్లాలని డిమాండ్ చేశారు. . తెలంగాణలో అత్యధికంగా బీసీలు ఉన్నారని, ఓట్లు కూడా ఎక్కువ శాతం బీసీలే ఉన్నారన్నారు. బీసీల రిజర్వేషన్లపై ప్రభుత్వం వైఖరిని ప్రకటించకుంటే బీసీలు ఎమ్మెల్యే కార్యాలయాలను ముట్టడించాల్సి ఉంటుందని హెచ్చరించారు.

# అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

● దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్




మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలునాయక్

**దేవరకొండ :** అర్హులందరికీ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందుతాయని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. మంగళవారం దేవరకొండ మున్సిపాల్టీ పరిధిలోని 5వ వార్డుతో పాటు మండల పరిధిలోని శకృతండాలో నిర్వహించిన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు అర్హత కలిగిన వారి జాబితా అమోదించేందుకు నిర్వహించిన గ్రామ, వార్డు సభల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం జనవరి 26నుండి ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నాలుగు పథకాలు ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా విషయంలో ప్రజలు ఆందోళన చెందవద్దన్నారు. నాలుగు రోజుల పాటు అన్ని గ్రామాలు,వార్డుల్లో గ్రామసభలు నిర్వహించనున్నట్లు అయన పేర్కొన్నారు.ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి ఒక్క వాగ్దానాన్ని అమలు చేస్తుందని ఆయన హామీనిచ్చారు.ఈ సందర్భంగా పలువురు అర్హులకు సంక్షేమ పథకాలకు వర్తింపజేయాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, ఆర్డీఓ రమణారెడ్డి, నాయకులు ఎంఏ సిరాజ్ ఖాన్, ముక్కమళ్ల వెంకటయ్యగౌడ్, ఎండీ యూనూస్, కమిషనర్ సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

**సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ**

దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని ఆయా మండలాలకు చెందిన 107మంది లబ్ధిదారులకు మంజూరైన సీఎం సహాయనిధి చెక్కులను మంగళవారం ఎమ్మెల్యే బాలునాయక్ పంపిణీ చేశారు. అనంతరం చింతపల్లి మండలానికి చెందిన పలువురికి కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ దొంతం అలివేలు, మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, ఎంఏ సిరాజ్‌ఖాన్, ముక్కమళ్ల వెంకటయ్యగౌడ్, నల్లగాసు జాన్‌యాదవ్, పవన్, యూనూస్, నాగభూషణం, వడ్త్య దేవేందర్,తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో స్నేహభావం పెంపొందుతుంది



చెస్ పోటీలను ప్రారంభిస్తున్న జడ్జిలు

**దేవరకొండ :** క్రీడలతో స్నేహభావం పెంపొందుతుందని దేవరకొండ సీనియర్ సివిల్ జడ్జి అనిత అన్నారు.గణతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం దేవరకొండ కోర్టు ఆవరణలో న్యాయవాదుల బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రీడా పోటీలను ఆమె ప్రారంభించి మాట్లాడారు. ప్రతి ఒక్కరూ తమ నిత్య జీవితంలో క్రీడలను భాగస్వామ్యం చేసుకుంటే మానసిక రుగ్మతలు దూరమవుతాయని అన్నారు. పని ఒత్తిడితో ఉండే న్యాయవాదులు క్రీడలతో మానసిక ప్రశాంతత పొందుతారని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూని యర్ సివిల్ జడ్జి పి.రవీందర్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కె.వి.ఎస్ హరీష్‌బాబు,న్యాయవాదులు గాజుల ఆంజనేయులు, షౌకత్‌అలీ, ఏజీపీ రమాశంకర్, లోహిత్‌రెడ్డి, ఇంద్రవరప్రసాద్, రమేష్, అశోక్, ఉమామహేష్, రాములు, రియాజొద్దీన్, రవి ఉన్నారు.

## నెల్లికల్లు భూములపై అధికారులతో సమీక్ష

**నాగార్జునసాగర్ :** భూములన్నింటికీ పట్టాలందించాలనే ఉద్దేశంతో పైలట్ ప్రాజెక్టగా తీసుకున్న నెల్లికల్లు భూముల సమస్యలపై జిల్లా రెవెన్యూ, అటవీ శాఖ అధికారులతో మాజీ మంత్రి జానారెడ్డి సమీక్ష నిర్వహించారు. మంగళవారం స్థానిక విజయవిహార్ సమావేశ మందిరంలో అధికారులు తెలిపిన పలు సమస్యలకు పరిష్కారం చూయించారు. అన్ని సమస్యలు పరిష్కరించి త్వరలో రైతులందరికీ పట్టాదారు పాసుపుస్తకాలు అందజేయాలని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, ఫారెస్ట్ అధికారులు, సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోపణలు అవాస్తవం

**మిర్యాలగూడ :** తనపై గ్రామానికి చెందిన కొందరు చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని మండలంలోని అవంతీపురం పంచాయతీ కార్యదర్శి సోమిడి గాయత్రి తెలిపారు. మంగళవారం ఆమె స్థానికంగా మాట్లాడుతూ తను రెండేళ్లుగా అవంతీపురం పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ట్రాక్టర్, ట్రాలీ, ట్యాంక్ రిజిస్ట్రేషన్‌కు డబ్బులు డ్రా చేశారని, గ్రామపంచాయతీ పరిధి మొత్తం సర్వే నెం.628లో ప్రభుత్వ భూమి ఉందని. 2015-16 రివిజన్ రికార్డ్ ప్రకారం మాత్రమే రికార్డు మెంటేన్ చేస్తున్నట్లు చేస్తున్నట్లు తెలిపారు. రికార్డు మార్చడానికి, జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు, మ్యారేజ్ సర్టిఫికెట్స్ ఇవ్వడానికి తాను డబ్బులు తీసుకుంటున్నానన్న ఆరోపణలు నిజం కాదన్నారు. గ్రామ మాజీ ప్రజాప్రతినిధులు చెప్పిన విధంగా వ్యవహరించడం లేదని, వారి సొంత ఖాళీ భూములను రికార్డుల్లో నమోదు చేయలేదని తనను వ్యక్తిగతంగా, మానసికంగా వేధిస్తున్నారని, ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేయించి సస్పెండ్ చేయిస్తామని, ఇక్కడి నుంచి దూర ప్రాంతాలకు బదిలీ చేయిస్తామని బెదిరిస్తున్నారని తెలిపారు. మహిళా ఉద్యోగిని అని చూడకుండా వాట్సాప్ గ్రూపుల్లో తపై పోస్టులు అవమానకరంగా పెడుతున్నారని, భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. తనపై ఇచ్చిన ఆరోపణలకు విచారణకు సిద్ధంగా ఉన్నాన్నారు.

# లబ్ధిదారుల జాబితాలో పారదర్శకత పాటించాలి



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

**పెద్దవూర :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులపై గ్రామాల్లో నిర్వహిస్తున్న గ్రామసభల్లో లబ్ధిదారుల జాబితాను పారదర్శకంగా చేపట్టాలని అదనపు కలెక్టర్ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మండలంలో మొదటి రోజు నిర్వహించిన గ్రామసభల రివ్యూ సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. అర్హులైన నిరుపేదలు అందరికీ కొత్త రేషన్ కార్డుల పంపిణీకి ఏర్పాట్లు చేయాలని సూచించారు. గత గ్రామసభల్లో గ్రామాలలో ఇళ్లు లేని వారి నుంచి దరఖాస్తులు స్వీకరించినట్లు, ప్రస్తుతం క్షేత్రస్థాయిలో ప్రజల సమక్షంలో గ్రామసభలో పరిశీలించాలని పేర్కొన్నారు. రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల కోసం మండల కేంద్రంలోని ప్రజా పాలన సేవా కేంద్రాలలోనూ దరఖాస్తులు ఇవ్వవచ్చునని తెలిపారు. ఈ పథకాలను అనర్హులకు కాకుండా నిజమైన అర్హులకు అందేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రాజ్‌కుమార్, తహసీల్దార్ సరోజ పావని, ఎంపీడీఓ సుధీర్‌కుమార్, ఏఓ సందీప్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ దీక్షిత్‌కుమార్, ఆర్‌ఐ హబీబ్, సూపరింటెండెంట్ హఫీజ్‌ఖాన్, పంకజ్‌రెడ్డి, కార్యదర్శులు శ్యాంసుందర్‌రెడ్డి, వద్ర నాగిరెడ్డి పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడపొద్దు : ఎంవీఐ

**మిర్యాలగూడ టౌన్ :** మద్యం సేవించి వాహనాలు నడపవద్దని మిర్యాలగూడ మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్(ఎంవీఐ) వీరస్వామి, ట్రాఫిక్ ఎస్‌ఐ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం పట్టణంలో శిష్య, సెయింట్ జాన్స్ స్కూళ్లలో నిర్వహించిన రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు రోడ్డు దాటేప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలని, రోడ్లను క్రీడా మైదానంగా వాడుకోవద్దన్నారు. మైనర్లు వాహనాలను నడిపితే అనేక ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. వాహనాలు నడిపేటప్పుడు ఎవరూ సెల్‌ఫోన్లు మాట్లాడవద్దన్నారు. కార్యక్రమంలో స్థానినక కౌన్సిలర్ శాగ జయలక్ష్మి, శిష్య, సెయింట్ జాన్స్ విద్యా సంస్థల చైర్మన్ అలుగుబెల్లి శ్రీనివారెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులకు సంక్షేమ పథకాలు అందించాలని వినతి

**దేవరకొండ :** అర్హులైన పేదలందరికీ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందించాలని కోరుతూ మంగళవారం బీజేపీ ఆధ్వర్యంలో దేవరకొండ ఆర్డీఓ రమణారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ ఏటి కృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, రైతుబంధు ఇవ్వాలన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలన్ని అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రానున్న స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులను ప్రజలు నిలదీస్తారన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో సుధాకర్, బెజవాడ శేఖర్, నక్క వెంకటేష్, వెంకటేష్, నర్సింహ, వెంకటేష్, పద్మ తదితరులు పాల్గొన్నారు.

**చింతపల్లి :** గ్రామాల్లో అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు సముద్రాల నగేష్ కోరారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి ఎంపీడీఓకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు నక్క వెంకటేష్ యాదవ్, కృష్ణ, రామకృష్ణ, శేఖర్, పాల్గొన్నారు.